నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం
23 జనవరి 2026 పేజీలు : 08






## అంగన్‌వాడీల ఉద్యమం ఫలించేనా..!

07 పేజీలో

## కలువాయిలో కలెక్టర్ హిమాన్షు శుక్లా
# సుడిగాలి పర్యటన



వివరాలు 6లో

స్వచ్ఛ సర్వేక్షన్‌లో..
## ఉత్తమ ర్యాంకు సాధించాలి

■ కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నాలెడ్జ్ పార్ట్నర్ ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ (ఏఐఐఎల్ఎస్‌జి) ఆధ్వర్యంలో సామర్థ్యాల పెంపు అంశంపై వార్డు సచివాలయ కార్యదర్శులకు శిక్షణ తరగతులను గురువారం నిర్వహించారు. శిక్షణా తరగతులకు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వార్డు సచివాలయ కార్యదర్శులకు శిక్షణ అందిస్తున్న ప్రతిష్టాత్మక సంస్థ ద్వారా నేడు 100వ శిక్షణా తరగతులను నెల్లూరు నగర కార్పొరేషన్‌లో నిర్వహించుకోవడం శుభపరిణామమని కమిషనర్ శిక్షకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఉత్తమ ర్యాంకును సాధించే దిశగా వార్డు సచివాలయ కార్యదర్శులు శిక్షణ పొంది అన్ని అంశాలలో అనుభవం తెచ్చుకోవాలని

-మిగతా 2లో




## నేడు పిల్లలకు అక్షరాభ్యాసం జరిపే
# వసంత పంచమి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :**

వసంత పంచమి మాఘ శుద్ధ పంచమి నాడు జరుపబడును. దీనిని శ్రీ పంచమి అని మదన పంచమి అని కూడా అంటారు. మాఘశుద్ధ పంచమి సరస్వతీదేవి జన్మించిన రోజు. ఈ పండుగ యావత్ భారతదేశంలో విశేషముగా జరుపుకుంటారు. ఈ రోజు సరస్వతి దేవికి పూజ చేయవలెను. రతీ మన్మథులను పూజించి మహోత్సవ మొనరించవలెనని, దానాలు చేయవలెనని, దీని వలన మాధవుడు (వసంతుడు) సంతోషించునని నిర్ణయామృతకారుడు తెలిపెను. అందువలన దీనిని వసంతోత్సవం అని కూడా అంటారు. "మాఘ శుద్ధ పంచమి నాడు వసంత ఋతువు ప్రారంభమగును. ఈనాడు విష్ణువును పూజింపవలెను. చైత్ర శుద్ధ పంచమి నాడు వలెనే బ్రాహ్మణులకు సంతర్పణ చేయవలెను".



### అక్షరాభ్యాసం :

2026లో వసంత పంచమి జనవరి 23, శుక్రవారం జరుగుతుంది. తిథి వివరాలుమాఘ శుక్ల పక్ష పంచమి తిథి జనవరి 23 తెల్లవారుజాము 2:22 గంటలకు ప్రారంభమై, జనవరి 24 తెల్లవారుజాము 1:46 గంటలకు ముగుస్తుంది. సూర్యోదయ తిథి ప్రకారం జనవరి 23నే పండుగ జరుపుకుంటారు. శుభ ముహూర్తం పూజకు ఉదయం 7:15 నుంచి మధ్యాహ్నం 12:33 గంటల వరకు అనుకూల సమయం. ఈ సమయంలో సరస్వతి పూజ, అక్షరాభ్యాసం, గృహప్రవేశం వంటి శుభకార్యాలు చేయవచ్చు.

మాఘ శుద్ధ పంచమి నాడు వచ్చే వసంతపంచమి నాడు జరిపే విద్యారంభ కార్యక్రమం అక్షరాభ్యాసం లేదా విద్యారంభం లేదా అక్షరారంభం అనేది ఒక సాంప్రదాయమైన కార్యక్రమం, ఆచారం. ఈ కార్యక్రమం జరిపిన నాటి నుండి పిల్లలు అక్షరాలు దిద్దడం ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని సాధారణంగా ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ పంచమి నాడు వచ్చే వసంతపంచమి నాడు జరుపుకుంటారు. ఈ పూజా కార్యక్రమంలో పిల్లలకు విద్యాదీక్ష ఇవ్వబడుతుంది, తద్వారా పిల్లవాడు అధికారిక విద్యను పొందేందుకు సిద్ధంగా తయారవుతాడు. ఈ ఆచారంలో సరస్వతీ దేవి పూజ చేస్తారు. వసంత పంచమి హిందూ పంచాంగంలో మాఘ శుక్ల పంచమి రోజున జరిగే పవిత్ర పండుగ. ఇది వసంత ఋతువు ప్రారంభానికి సూచికగా భావిస్తారు. ప్రాముఖ్యత రోజున

-మిగతా 7లో

# ఎల్ఆర్ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

## కమిషనర్ వైఓ నందన్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అనధికార లేఔట్ లో ప్లాట్ల యజమానులకు చట్ట బద్ధహక్కులు కల్పించే ఎల్ఆర్ఎస్ పథకం అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనధికార లేఔట్ లోని ప్లాట్ల యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం క్రమబద్ధీకరణ పథకం ఎల్ఆర్ఎస్ 2025 తేదీ 23 జనవరి 2026, అనగా రేపటితో ముగియనుందని, ఇప్పటివరకు వరకు క్రమబద్ధీకరించుకొని లేఅవుట్ల, ప్లాట్ల యజమానులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమబద్ధీకరించుకోని లేఅవుట్లు, ప్లాట్లలో నెల్లూరు నగరపాలక సంస్థ నుంచి ఎలాంటి అభివృద్ధి పనులు, మౌలిక వసతులు కల్పన ఉండబోదని యజమానులు గుర్తుంచుకొని తప్పనిసరిగా అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.



ఎల్ఆర్ఎస్ 2025 పథకం ద్వారా క్రమబద్ధీకరణకు ఇప్పటి వరకు 2145 దరఖాస్తు చేసుకోగా, వారిలో 498 మంది దరఖాస్తులను ఆమోదించి వారి లేఔట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరించామని కమిషనర్ తెలిపారు. అంటే సుమారుగా దరఖాస్తు చేసుకున్న వారిలో పాతిక శాతం క్రమబద్ధీకరణ జరిగిందని, మరో 1064 దరఖాస్తులు వివిధ దశలలో అనుమతుల కోసం ఆన్లైన్లో ఉన్నాయని తెలిపారు. ఎల్ఆర్ఎస్ పథకం అమలు ద్వారా నెల్లూరు నగరపాలక సంస్థకు సుమారుగా 11 కోట్ల రూపాయల ఆదాయం ఇప్పటివరకు వచ్చిందని కమిషనర్ తెలిపారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ఖాళీగా ఉన్న స్థలాల యజమానులు వారి స్థలాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అపరిశుభ్రంగా ఉన్న స్థలాలపై ఫిర్యాదులు వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. ఖాళీ స్థలాల యజమానులు అందరూ బాధ్యతగా క్రమం తప్పకుండా తమ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకొని, చుట్టుపక్కల వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. అపరిశుభ్రంగా ఉన్న స్థలాల యజమానులు స్పందించని పక్షంలో కార్పొరేషన్ ద్వారా పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టి యజమానులపై అపరాధ రుసుము, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. నగరవ్యాప్తంగా ఉన్న అన్ని ఖాళీ స్థలాలలో నగరపాలక సంస్థకు సంబంధించిన హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేసి ఉన్నామని, యజమానులు అందరూ వెంటనే స్పందించాలని కమిషనర్ తెలియజేశారు.

# ఫిబ్రవరి 1న 'న్యూరో స్పియర్ 2026' వైద్య సదస్సు

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నరాల వ్యాధుల (న్యూరోలజి అండ్ న్యూరోసర్జరీ) నిర్ధారణ, చికిత్సలో వస్తున్న అత్యాధునిక మార్పులు, క్లినికల్ అప్‌డేట్స్‌పై అవగాహన కల్పించే ఉద్దేశంతో నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ ఒక భారీ వైద్య సదస్సును నిర్వహిస్తుంది, విక్రమ సింహపురి న్యూరో క్లబ్ సహకారంతో "న్యూరో స్పియర్ 2026 : క్లినికల్ అప్డేట్స్ & బెస్ట్ ప్రాక్టీసెస్" అనే ఇతివృత్తంతో ఈ సదస్సు జరగనుంది. నెల్లూరులోని హోటల్ మినర్వా గ్రాండ్ లో ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు నిర్వహించబడుతుంది. న్యూరాలజీ, న్యూరో సర్జరీ, స్ట్రోక్ మేనేజ్‌మెంట్, ఎమర్జెన్సీ మరియు క్రిటికల్ కేర్ వంటి కీలక అంశాలపై జాతీయ స్థాయి నిపుణులు ప్రసంగించనున్నారు. సదస్సులో పాల్గొనే వైద్యులకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ (ఏపిఎంసి) ద్వారా 2 క్రెడిట్ పాయింట్లు కేటాయించబడతాయి. స్ట్రోక్ మేనేజ్‌మెంట్‌లో 'అజ్ఞాత పక్షవాతం'పై సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి.దీక్షాంతి నారాయణ్, స్ట్రోక్ చికిత్సలో త్రోంబోలిసిస్ ప్రాముఖ్యతపై డాక్టర్ బాల ఖాసీం ప్రసంగిస్తారు. న్యూరో సర్జరీ విభాగంలో తలకు తగిలే గాయాల ఆధునిక చికిత్సపై డాక్టర్ జి.దినేష్, పోస్ట్-ట్రామాటిక్ కన్కషన్స్‌పై డాక్టర్ ఉదయ్ కిరణ్ అవగాహన కల్పిస్తారు. ఎమర్జెన్సీ విభాగంలో న్యూరో అత్యవసర పరిస్థితుల నిర్వహణపై డాక్టర్ ఎం.ఎన్.ప్రకాష్, అవయవ దాన నిర్వహణపై డాక్టర్ పునుగోటి గౌతమ్ ప్రసంగిస్తారు. న్యూరో ఆంకాలజీ సెషన్‌లో క్యాన్సర్ చికిత్స వల్ల కలిగే నరాల సమస్యలపై డాక్టర్ మౌనిక రెడ్డి, న్యూరో ఆంకాలజీపై డాక్టర్ జి.హరిప్రియ వివరించనున్నారు. అలాగే ఎన్సెఫలోపతిపై డాక్టర్ వై.రఘు నందిని రెడ్డి, న్యూరో ఇంటర్వెన్షన్స్‌పై డాక్టర్ ఎన్.కృష్ణతేజ, గ్రే జోన్స్ సంబంధిత సవాళ్లపై డాక్టర్ విశ్వ కుమార్ కె.ఎస్ చర్చించనున్నారు. సమావేశంలో డాక్టర్ పి.దీక్షాంతి నారాయణ్, డాక్టర్ బాల ఖాసీం, డాక్టర్ జి.దినేష్, డాక్టర్ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.




## ముగిసిన గంధం

# మహోత్సవం

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :**

మండల కేంద్రమైన అనంతసాగరం గ్రామంలో శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ షా యూసుఫ్ అలీషా ఖాదరి రహమతుల్లా అలై వారి 44వ గంధ మహోత్సవ ఆస్థాన యూసుపియా సజ్జ ధనషిన్, పీఠాధిపతి సయ్యద్ హాజీ అలీషా ఖాదరి, సయ్యద్ హాలీ అలీషా ఖాదరి, (నజీర్ సాహెబ్) పేర్కొన్నారు. తహలీల్ ఫాతిహా ఖురాన్ పఠనం తరువాత ఫాతిహాఖాని జరిగిందని తెలిపారు. మూడు రోజులపాటు గంధ మహోత్సవం వైభవంగా జరిగిందని, ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తెలిపారు. శిష్య బృందం, బంధుమిత్రుల ఆధ్వర్యంలో జరిగాయని తెలిపారు. పాటకచేరి కవ్వాలి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించామని నిర్వాహకులు నజీర్ సాహెబ్ తెలిపారు.

# స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఉత్తమ ర్యాంకు సాధించాలి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకు సాధన కోసం గతంలో చేపట్టిన విధివిధానాలను, నిర్దిష్ట ప్రమాణాలను పాటిస్తూ దేశవ్యాప్తంగా నెల్లూరు నగరపాలక సంస్థ ఉత్తమ స్థానంలో నిలిచేలా ప్రతి ఒక్కరు నిబద్ధతగా విధులు నిర్వహించాలని సూచించారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందిన నగరాలలోని



పౌరుల సామాజిక స్పృహతోనే ఆయా దేశాలు అభివృద్ధి చెంది స్వచ్ఛమైన, ఆదర్శనీయమైన నగరాలను నిర్మించుకోవడం సాధ్యపడిందని కమిషనర్ తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, నెల్లూరు నగరపాలక సంస్థ పారిశుద్ధ కార్మికుల కృషితో పాటు ముఖ్యంగా నగరాన్ని పరిశుభ్రంగా, పర్యావరణహితంగా ఉంచుకోవడానికి నెల్లూరు నగర ప్రజల సహకారం ఎంతో కీలకమని కమిషనర్ తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు తడి పొడి చెత్త బుట్టలను విడివిడిగా అందించడం, నిషేధిత ప్లాస్టిక్ వినియోగించకుండా ప్రత్యామ్నాయ విధానాలను ఎంచుకోవడం, రీసైక్లింగ్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ తదితర కార్యక్రమాలలో బాధ్యతగా సహకారం అందించడం వంటి జాగ్రత్త చర్యలతో పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణలను ప్రణాళిక బద్ధంగా నగర వ్యాప్తంగా అమలు చేయగలమని కమిషనర్ అభిప్రాయపడ్డారు. శిక్షణా కార్యక్రమంలో ఏఐఐఎల్ఎస్‌జి అహ్మదాబాద్, రీజనల్ డైరెక్టర్ అనిరుధ్ షియాల్, ఏపీ, తెలంగాణ, తమిళనాడు రీజినల్ డైరెక్టర్ చలపతి రాజ్, ప్రాజెక్టు మేనేజర్ రాజేష్, నోడల్ ఆఫీసర్ శివ నారాయణ, రిసోర్స్ పర్సన్స్ వెంకటేశ్వరరావు, తిరుపతిరావు, జయ మధురిమ, నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ మలేరియా విభాగం డాక్టర్ జిజియా, వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క గృహానికి సర్వే నిర్వహించాలి


## కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక 15వ డివిజన్ బాలాజీ నగర్ ప్రాంతంలోని భారతి అపార్ట్మెంట్ ప్రాంగణంలో జరుగుతున్న నక్ష ప్రాజెక్టు సర్వే నిర్వహణ తీరును గురువారం పర్యవేక్షించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నక్ష ప్రాజెక్టు సర్వే ద్వారా నగరవేత్తంగా అన్ని డివిజన్లో ప్రతి ఒక్క గృహానికి సర్వే నిర్వహించి పూర్తిస్థాయిలో నిర్మాణ కొలతలను సేకరించాలని లక్ష బృందానికి కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం టీపీఒ సతీష్, వార్డు సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులేజేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# తెలుగును పాలనా భాషగా పటిష్టంగా అమలు చేయాలి

## గిడుగు 86వ వర్ధంతి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** తెలుగు భాషను పాలనాభాషగా పటిష్టంగా అమలు చేయాలని లోక్ సత్తా ఉద్యమ సంస్థ సమన్వయ కమిటీ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ పాలన కార్యక్రమాలన్నీ తెలుగులోనే నిర్వహించాలన్నారు. ప్రాథమిక విద్యను మాతృ భాషలో కనీసం 30శాతం అభ్యసించకుంటే అది మృత భాషగా మారుతుందని యునెస్కో హెచ్చరించిందన్నారు. జిల్లాలో అధికార భాష శాఖలను ఏర్పాటు చేసి తీరుతెన్నులపై పరిశీలించాలని కోరారు. రచయితలు, కవులు కళాకారులు, మేధావులు నిరంతరం తెలుగు భాషకు వన్నె తెచ్చేవిధంగా కృషి చేయాలన్నారు. వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు 86వ వర్ధంతి సందర్భంగా వారిని స్ఫూర్తిగా తీసుకొని తెలుగు భాష పరిరక్షణకు రాష్ట్ర తెలుగు అధికార భాషా సంఘం, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# టెన్త్ స్టడీ అవర్స్ పరిశీలన



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొత్తపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో గురువారం 10వ తరగతి వంద రోజులు ప్రణాళికలో భాగంగా పది విద్యార్థుల స్టడీ అవర్స్‌ను ఎంఈఓ-2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పది విద్యార్థులకు రాష్ట్ర ప్రభు త్వం పరీక్షల షెడ్యూల్‌లు విడుదల చేసిందని, దీనికి అనుగుణంగా విద్యార్థులు బాగా చదువు కోవాలని సూచించారు. ఉదయం 8 నుంచి 9 వరకు, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు, ఆదివారం 9 నుంచి 1 గంట వరకు పది విద్యార్థులకు ఉపాధ్యాయులు అందుబాటు లో ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నవాబుపేట పీఎస్‌ను సందర్శించిన ఏఎస్పీ దీక్ష

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు టౌన్ ఎస్డిపిఓగా నూతన బాధ్యతలు స్వీకరించిన ఏఎస్పీ దీక్ష ఐపిఎస్ గురువారం నవాబుపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భం గా స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు దీక్ష కౌన్సి లింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ.. నెల్లూరు టౌన్‌లో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే పీడీ యాక్ట్‌లు అమలు చేస్తామని, రౌడీ, కేడి, డీసీల కదలికలపై పటిష్ట నిఘ కొనసాగుతుందని హెచ్చరించారు. నేరాలకు పాల్పడి జీవితాలను సర్వనాశనం చేసుకోవద్దని, నేర ప్రవృత్తిని విడిచిపెట్టి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలని సూచించారు. అదేవిధం గా పద్ధతులు మార్చుకోండి.. చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు దూరంగా ఉండాలని, రౌడీ షీటర్ల ప్రస్తుత జీవిస్తున్న విధానం జీవనోపాధి కోసం చేస్తున్న వృత్తులపై వివరాలు అడిగి తెలుసుకు న్నారు. అనంతరం నవాబుపేట పరిధిలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి ఆత్మకూరు బస్టాండ్, రైల్వే స్టేషన్ పరిసరాలలో ప్రజలతో మాట్లాడి నెల్లూరు టౌన్ ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన



లక్ష్యమని పేర్కొన్నారు. అంతేకాకుండా నెల్లూరు టౌన్‌లో నేరాల నియంత్రణ ఓపెన్ డ్రింకింగ్ అరికట్టుట, విజిబుల్ పోలీసింగ్ నిర్వహణతో పాటు మహిళలపై జరిగే నేరాలను అరికట్టుటకు ప్రత్యేక దృష్టి సారిస్తామని ఏఎస్పీ స్పష్టం చేశారు. నిబంధనలు, సమయపాలన పాటించకుండా తిరిచి ఉన్న అన్ని రకాల షాపులు మూసివేయిం చారు. దుకాణాల యజమానులకు తగిన సూచ నలు సలహాలు అందించి ప్రతి ఒక్క దుకాణదా రుడు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని నిబంధనలను పాటిస్తేనే వ్యాపారాలకు భద్రత అని సూచించారు. కార్యక్రమంలో నవాబుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# సంతపేట పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ అజితా వేజెండ్ల ఆదేశాలు, అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య సూచనల మేరకు నెల్లూరు టౌన్ ఏఎస్పి దీక్ష ఆధ్వర్యంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకటే లక్ష్యంగా సంతపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పరపాలెం ప్రాంతంలో నెల్లూరు టౌన్ సబ్ డివిజన్‌లోని సిఐలు, ఎస్సైలు, స్పెషల్ పార్టీ సిబ్బంది సుమారు 60 మందితో గురువారం ఉదయం కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ దీక్ష మాట్లాడుతూ.. సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచడానికి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ, శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఏరివేతే లక్ష్యంగా ఉప్పరపాలెం ప్రాంతంలో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా శోధించి, సరైన పత్రాలు లేని 20 బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా అనుమానితులను తనిఖీ చేసి వారి వేలిముద్ర లను సేకరించినట్లు తెలిపారు. అంతేకాకుండా జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు కఠినమైన ఆదేశాలు ఉన్నాయని, తమ టౌన్ డివిజన్ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి, చట్టాలను అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు నమోదు చేస్తామని హెచ్చరించారు. నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీస్ శాఖ నిర్వహించే కార్డెన్ సర్చ్ కార్యక్రమానికి ప్రజల వంతు సహకా రాన్ని అందించాలని ఆమె కోరారు.అదేవిధంగా వెండి, బంగారు వంటి చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న వారు,రికార్డులు లేని అన్ని వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వంటి వాటిని గుర్తించి స్వాధీనపర్చుకోవడమే ఈ యొక్క కార్డన్ సర్చ్ ముఖ్య ఉద్దేశమని, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100/112కు తెలియజేయాలని ఈ సందర్భంగా ఏఎస్పీ దీక్ష కోరారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్లో సంతపేట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వై.వి సోమయ్య, చిన్న బజార్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వరరావు, దర్గామిట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కళ్యాణ్ రాజు, వేదయపాలెం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్సై బాలకృష్ణ, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అకస్మిక తనిఖీలు చేపట్టిన ఎంపీడీఓ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని అనంతమడుగు స్వర్ణ గ్రామ సచివాలయంలో సైదాపురం మండలం ఎంపీడీవో ఎంవి మోహన్ రెడ్డి అకస్మాత్ తనిఖీలు చేశారు. సచివాలయం సిబ్బంది టైం టు టైం డ్యూటీకి వస్తున్నారా.. లేదా.. అని తనిఖీ చేశారు. అంతేకాకుండా యూనిఫైడ్ ఫ్యామిలీ బెనిఫిట్ సర్వే, సిటిజెన్, ఈకేవైసీ సర్వే, ఇతర సర్వేల గురించి ఎంతవరకు పని చేశారన్న విషయాలపై చర్చించి మిగతా బ్యాలెన్స్ ఉన్న వాటిని కూడా త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో ఎంవి మోహన్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆయన సచివాలయంలోని రికార్డులన్నీ కూడా పరిశీలించి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.

## బాధితులకు న్యాయం చేయాలి

### తహసిల్దార్‌ను కోరిన సీపీఐఎం నాయకులు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఊటుకూరు పంచాయతీ పరిధిలో గల మిక్స్ కాలనీలో భోగి పండగ రోజున హెచ్.పీ గ్యాస్ సిలిం డర్ పేలి 8 గుడిసెలు దగ్ధమయ్యాయి. అందులో నివసిస్తున్న వారు ఆ సమయంలో ఇంటి పరిధిలో లేనందున ఎటువంటి ప్రాణాన్ని జరగకుం డా బయటపడ్డారు. అయితే సర్వం కోల్పోయిన బాధితులు కట్టుబట్టలతో వీధిన పడిన పరిస్థితి ఏర్పడింది. దీనిపై స్పందించిన సిపిఐఎం సైదా పురం మండల ఇన్చార్జి పంచేటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గుడిసెలు కాలి పోయిన బాధితులకు న్యాయం చేయాలని గురువారం తహసిల్దార్ కార్యా లయం ఎదుట నినాదాలు చేశారు. అనంతరం బాధితుల తరఫున సిపిఐ ఎం పంచేటి శ్రీనివాసులు తహసిల్దార్ సుభద్రకు వినతి పత్రం అందజేశా రు. అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ.. బాధితులకు వసత గృహాలు ఏర్పాటు చేయాలని తహసిల్దార్ సుభద్రకు విన్నవించారు. న్యాయం చేయ నిపక్షంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని పంచేటి శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో బాధితులు పాల్గొన్నారు.

# మంత్రి నారాయణ మానవత్వం

- కువైట్‌లో గుండెపోటుతో నెల్లూరు వాసి షహనాజ్ మృతి
- తల్లి మృతదేహం కోసం కూతురు ఆవేదన
- కడసారి చూపు కోసం తపన
- సహాయం కోసం మంత్రి నారాయణను ఆశ్రయించిన కూతురు రిజ్వానా
- తక్షణం స్పందించి కొండంత అండగా నిలిచిన మంత్రి
- కువైట్ లోని ఇండియన్ ఎంబసీతో మాట్లాడిన మంత్రి

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

కువైట్‌లో విషాద ఘటన చోటు చేసుకుంది. నెల్లూరు సిటీ నియోజకవర్గం జనార్ధన రెడ్డి కాలనీ నుంచి ఉపాధి కోసం



కువైట్ వెళ్లిన షేక్ షహనాజ్ అనే మహిళ అక్కడ గుండెపోటుతో మరణించింది. దిక్కుతోచని షహనాజ్ కూతురు రిజ్వానా సహాయం కోసం మంత్రి నారాయణను ఆశ్రయించింది. తక్షణం స్పందించిన మంత్రి షహనాజ్ మృతదేహాన్ని రప్పించేం దుకు కృషి చేసి మానవత్వం చాటుకొన్నా రు. నగరంలోని జనార్ధన్ రెడ్డి కాలనీకి చెందిన షేక్ షెహనాజ్ అనే మహిళ తన కుటుంబాన్ని పోషించుకోవటం కోసం కువైట్ వెళ్ళింది. అయితే విధి వంచించింది. అక్కడ ఆమె అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. అప్పటి వరకు తల్లి పంపే డబ్బుతో జీవనం సాగించిన కుమార్తె రిజ్వానాకు ఒక్కసారిగా కొండంత కష్టం వచ్చి పడింది. కువైట్‌లో తమకు తెలిసిన వారెవరూ లేకపోవడంతో తల్లి భౌతికకా యాన్ని నెల్లూరుకు ఎలా తీసుకురావాలో తెలియక ఆ యువతి దిక్కుతోచని స్థితిలో కన్నీరుమున్నీరైంది. కడసారి తన తల్లిని చూసుకునే అవకాశం కల్పించాలని, మృత దేహాన్ని స్వస్థలానికి రప్పించాలని కోరు తూ.. రిజ్వానా మంత్రి నారాయణను వేడు కుంది. బాధితురాలి ఆవేదన విన్న మంత్రి చలించిపోయారు. తక్షణమే రంగంలోకి దిగి కువైట్‌లోని ఇండియన్ ఎంబసీ అధికారులతో ఆయన ఫోన్లో మాట్లాడారు. దౌత్యపరమైన అడ్డంకులను తొలగించి, షెహనాజ్ మృతదేహాన్ని వీలైనంత త్వరగా నెల్లూరుకు పంపేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. మంత్రి చొరవతో మృతదేహాన్ని తీసుకువచ్చే ప్రక్రియ వేగవంతమైంది. ఆపదలో ఉన్నప్పుడు నేనున్నా అంటూ భరోసా ఇచ్చిన మంత్రి నారాయణ మానవత్వానికి నెల్లూరువాసులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఒక నిరుపేద



కుటుంబానికి అండగా నిలిచి, వారి కష్టాన్ని తీర్చిన మంత్రికి షెహనాజ్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎరుకలసాని నగర్‌లో పోలీసుల కార్డెన్‌సెర్చ్

- 43మోటర్‌సైకిళ్ళు, 5ఆటోలు స్వాధీనం
- 50మందితో ముమ్మర తనిఖీలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఎరుకులసానినగర్‌లో గురువారం పోలీసు అధికారులు, పోలీసులు 50మంది కార్డెన్‌సెర్చ్ కార్యక్రమం నిర్వహించి అడుగడుగునా గాలించి తనిఖీలు చేసి సక్రమ రికార్డులు లేని 43మోటర్‌సైకిళ్ళను, 5ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్‌పి అజితవేజెండ్ల ఆదేశాల మేరకు స్థానిక డీఎస్పీ కె.వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆత్మకూరు, సంగం సీఐలు జి.గంగాధర్, శ్రీనివాసులు, 40మంది పోలీసులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటా పరిశీలించారు. వారి ఆధార్ తదితర కార్డులను పరిశీలించారు. తెల్లరేసరికే వారంతా పెద్దసంఖ్యలో ఆప్రాంతానికి చేరుకొని తనఖీలు నిర్వహించగా వారంతా ఆందోళనకు గురయ్యారు. అసాంఘిక కార్యకలాపాల నివారణలో భాగంగా



ఈ కార్డెన్‌సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని డీఎస్పీ వేణుగోపాల్ పేర్కొన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా నివాసాలుంటున్నారా, సంచరిస్తున్నారా అని వారు అక్కడి మహిళలనడిగి తెలుసుకున్నారు. సరైన పత్రాలు లేని 43మోటర్‌సైకిళ్ళను, 5ఆటోలను స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ వెల్లడించారు. అనంతరం డిఎస్‌పి కాలనీ వాసులనుద్దేశించి ప్రసంగించారు. వాహనాలకు సరైన రికార్డుటుండాలని, ద్విచక్ర వాహనకారులు తప్పకుండా ధరించాలని ఆయన సూచించారు. మద్యం సేవించి, మత్తు పధార్ధాలను స్వీకరించి వాహనాలను నడుపరాదని, అసాంఘిక కార్యకలాపాలపట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సెల్‌ఫోన్‌లలో వచ్చే ఫేక్‌మెసేజీల పట్ల జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు, జూదం తదితరాలపై తాము ప్రత్యేక నిఘా ఉంచామని, ఏదేని అలాంటి సమాచారం ఉంటే పోలీసులకు సమాచారమివ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కంచి ఆర్ధికసాయం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరుదరూరల్ మండలంలో ఇటీవల మృతి చెందిన నలుగురి కుటుంబాల వారికి గురువారం నిత్యాన్నదాత, శ్రీసాంబ శివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచిపరమేశ్వరరెడ్డి 10వేల రూపాయల వంతున 40వేల రూపాయలను అందజేశారు. ఆయన ఆయా గ్రామాల్లోని ఆయా కుటుంబాలవద్దకు వెళ్ళి పరామర్శించి తమవంతుగా 10వేల రూపాయల వంతున ఆర్ధికసాయమందించారు. రెండేళ్ళక్రితం ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఔట్‌పేషెంట్లు, వారి సహాయకులు, ఇన్‌పేషెంట్ల సహాయకులు దాదాపు ఆరేడువందలమందికి ప్రతినిత్యం ఉచితంగా అత్యంత రుచికరమైన భోజనాన్ని సమకూరుస్తున్న పరమేశ్వరరెడ్డి ఈ కార్యక్రమాన్ని ఆజన్మాంతం నిర్విరామంగా కొనసాగిస్తామని ప్రకటించి అందుకుగాను హాస్పిటల్ ప్రాంగణంలో దాదాపు 65లక్షల రూపాయలతో భవనం కూడా స్వంతనిధులతో నిర్మించారు. దాంతోపాటు ఆయన సామాజికసేవా కార్యక్రమాలు తమ స్వంత గడ్డపై అందించాలని ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి 10వేల రూపాయలవంతున స్వంత నిధులు అందించేలా ఏడాదిన్నరక్రితం ప్రారంభించి కొనసాగిస్తున్నారు. ఆయన స్వంత నిధులతోనే ఒక కైలాస రధయాత్రావాహనాన్ని, నాలుగు శవశీతలపేటికలను కూడా సమకూర్చారు. నిత్యం జనాలు ఇబ్బందిపడుతున్న దృష్ట్యా ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండువద్ద, నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై నెల్లూరు పాళెం కూడలి వద్ద తాగునీటిసరఫరా కేంద్రాలను ఏర్పాటు చేశారు. దాంతోపాటు ఆత్మకూరు పరిధిలో గిరిజనులు వివాహం చేసుకునే సమయంలో దంపతులకు నూతన దుస్తులు, వధువుకు 10వేల రూపాయలనగదు అందించేలా గిరిజనవివాహకానుక అనే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. పట్టణంలో మృతులకుటుంబాలకు ఆర్ధికసాయమందించే కార్యక్రమాన్ని మండలానికి విస్తరించారు. గురువారం అప్పారావు పాళెంలోఇటీవల మృతిచెందిన కరేటి లక్ష్మమ్మకుటుంబాన్ని, నల్లపురెడ్డిపల్లిలో ఇటీవల మృతిచెందిన పాణెం పెంచలయ్య, ధన్యాసి తిరుపాలు కుటుంబాలను, ఆరవేడుకు చెందిన గోగిరెడ్డి పెద్దకన్నయ్యకుటుంబాన్ని కంచి పరమేశ్వరరెడ్డి పరామర్శించి ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్ధికసాయాన్ని అందజేశారు. కంచిపరమేశ్వరరెడ్డి అందిస్తున్న సామాజిక సేవలు అమోఘం, అత్యంత ప్రయోజనకరం, అభినందనీయం అని సర్వత్రా కొనియాడుతున్నారు. ఆర్ధికసాయమందుకున్న మృతుల కుటుంబాల వారు పరమేశ్వరెడ్డి సేవానిరతిని కొనియాడి ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టస్ట్ ప్రతినిధి మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేని పరామర్శించిన ఆనం విజయకుమార్ రెడ్డి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై శాస్త్ర చికిత్స చేయించుకొని తను విశ్రాంతి తీసుకుని మొదటిగా కావలి పట్టడానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డిని రాష్ట్రంలో ఉన్న వైసీపీ నాయకులు, జిల్లాలో ఉన్న నాయకులు నియోజకవర్గంలోని పార్టీలతో పని లేకుండా వారి అభిమానులు నియోజకవర్గంలో భారీ సంఖ్యలో హాజరై పరామర్శిస్తున్నారు. అదేవి ధంగా నెల్లూరు రూరల్ వైసీపీ ఇన్‌చార్జ్ ఆనం విజయకుమార్‌రెడ్డి, సుగు ణమ్మ దంపతులు రామిరెడ్డి గృహానికి వచ్చి ఆయనను పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఇంకా కొద్ది రోజులు విశ్రాంతి తీసుకోవాలని కావలి నియోజకవర్గ ప్రజలకు మీరు చాలా సేవ చేయాలని, ఇంతమంది అభిమానులను ఈ గృహంలో



చూద్దాం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.

## లోకేష్ జన్మదినవేడుకలకు తరలిరావాలి : తుమ్మల



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో ఈనెల 23వ తేదీ శుక్రవారం తెలుగుదేశం యువనాయకుడు, రాష్ట్ర విద్యా శాఖామంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలను నిర్వహించున్నామని, అందరూ తరలిరావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి కోరారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలమేరకు స్థానిక మున్సిపల్ బస్టాండువద్ద లోకేష్ జన్మదినోత్సవ వేడుకలను నిర్వహిస్తామన్నారు. యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల మనసులను గెలుచుకొని తిరుగులేని ఆదిక్యతతో పార్టీని అధికారంలోకి తెచ్చిన యువనాయకుడు నారాలోకేష్ అని, యువతకు ఆశ, రైతులకు భరోసా కల్పించిన నాయకుడని, ఆయన43వ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం, సమీపంలోని హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తామని చంద్రారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమాలకు పట్టణంలోని పట్టణ టిడిపి కమిటీ, అనుబంధసంఘాల కమిటీలు, వార్డు కమిటీలు, యూనిట్‌క్లస్టర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్‌కమిటీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులందరూ తరలివచ్చి కార్యక్రమాలను విజయవంతం చేయాలని చంద్రారెడ్డి కోరారు.

## కంచర్లను సత్కరించిన విశ్రాంతి మున్సిపల్ కమిషనర్



**కావలి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిల్లా తెలుగు యువత మొదటి అధ్యక్షులు కంచర్ల విజయభాస్కర్‌ను విశ్రాంతి మున్సిపల్ కమిషనర్ రవికుమార్ ఘనంగా సత్కరించారు. చాలా రోజుల తర్వాత కావలికి విచ్చేసిన ఆయనకు రవికుమార్ తన స్వగృహంలో సత్కరించి విందు ఏర్పాట్లు చేశారు. అనంతరం పాత రోజుల్లో మున్సిపల్ విధుల్లో ఉన్న తనకు ఎంతో అండగా నిలిచారని నాటి ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు పాలనలో తనకు ఎంతో సహకరించిన పాత స్నేహ బంధాన్ని దృష్టిలో పెట్టుకొని కావలికి విచ్చేసిన ఆయనకు గౌరవార్ధంగా సత్కరించినట్లు రవికుమార్ అన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా రవికుమార్ తో తనకు ఎంతో అనుబంధం ఉందని కాను ప్రత్యేకించి చేసింది ఏమీ లేకపోయినా తనను నిత్యం అభిమానిస్తుండడం తన అదృష్టంగా కంచర్ల విజయభాస్కర్ తెలిపారు. అలాగే ఆయన రాష్ట్ర ఆయన ఉద్యోగిగా ప్రజలకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సేవలు అందించారని తెలిపారు. అభినందన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్రంగా కంచర్ల మురళి మాట్లాడుతూ.. కావలి ప్రాంతానికి కంచర్ల విజయభాస్కర్ దూరంగా ఉన్న ఆయనను అభిమానించేవారు ఎంతోమంది జిల్లాలో ఉండడం విశేషమని తెలిపారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన క్రీడా పోట్టేల్లో గెలుపొందిన విజేతలకు గురువారం సాయంత్రం బహుమతులు ప్రచారం జరిగింది. పైనంపురం గ్రామపంచాయతీ కేంద్రంగా పోటీలు జరిగినాయి. జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ బాబు, ఏఎంసి డైరెక్టర్ వాణి భవానీ నాయుడు సంయుక్తంగా ఈ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవం




**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో గురువారం విట్స్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మధుకర్ ఆధ్వర్యంలో కళాశాల 37వ రహదారి భద్రత మహోత్సవాలు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్టీవో మురళీధర్, విశిష్ట అతిథి మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్ సుందరరావు విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు రహదారి భద్రతకు సంబంధించిన నిబంధన అన్నిటిపైన అవగాహన కలిగి ఉండి, ఏ విధమైన పొర పాట్లకు తావు ఇవ్వక ప్రమాదాల బారి నుండి తమను తాము కాపాడుకుంటూ, ఇతరులకు కూడా ఇబ్బంది కలుగజేయకూడదని ఉద్బోధించారు. కావలి రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సుకు హాజరైన అసిస్టెంట్ మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్ లక్ష్మీభాయి మాట్లాడుతూ.. వాహనాన్ని నడుపువారు విధిగా హెల్మెట్‌ను, సీటు బెల్టును ఉపయోగించాలని, మద్యం సేవించి వాహనాన్ని నడపటం, అతివేగంగా వాహనాన్ని నడపటం నేరపూరితమైన చర్యగా అభివర్ణించారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. రహదారి భద్రత సూత్రాలను తప్పక పాటించాలని, సంబంధిత సర్టిఫికెట్లను కలిగి ఉండవలెనని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ డి.విద్యాధర కుమార్‌రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డా.డి.ప్రత్యూషరెడ్డి, అకాడమిక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. డి.లిఖిత్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామకృష్ణ విద్యార్థులను, నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో మోటారు వాహనాల అసిస్టెంట్ ఇన్ స్పెక్టర్ కరుణాకర్, ఆర్టీసీ డిపో మేనేజర్ ఆదినారాయణ, అసిస్టెంట్ మేనేజర్ కల్పన, ఆర్టీసీ ట్రాఫిక్ సూపర్వైజర్ రామకృష్ణ, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# కంపసముద్రంలో వైద్య బృందం పర్యటన



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలం కంపసముద్రంలో గురువారం వైద్య బృందం పర్యటించింది. కంపసముద్రం ఎస్సీ కాలనీలో ఇటీవల దీర్ఘకాలిక వ్యాధితో పలువురు వైద్య సేవలు తీసుకుంటూ కొందరు మరణించడంతో గ్రామంలో వైద్య పరీక్షలు చేయవలసిన ఆవశ్యకతను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రికి వివరించిన వెలుగు నాడు అంగన్వాడి ద్వారా మహిళా సాధికారిక జిల్లా అధ్యక్షురాలు మల్లు స్వాతిరెడ్డి వివరించగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో వైద్య బృందాన్ని గ్రామంలో పర్యటించేలా చర్యలు చేపట్టారు. నెల్లూరు నుండి వచ్చిన ప్రత్యేక వైద్య బృందంతో కలిసి మల్లు స్వాతిరెడ్డి గ్రామంలో ఈ వ్యాధిగ్రస్తుల ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి వారి వ్యాధి స్థితిని తెలుసుకొని వారి నుండి వివరాలు నమోదు చేశారు. తమ గ్రామంలో ఈ వ్యాధి నిర్మూలనకు పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు చేపట్టాలని వైద్య సిబ్బందికి కోరారు. ప్రతి ఇంటికి వెళ్లి వారికి మంత్రి చెప్పినట్లుగా ధైర్యం తెలుపుతూ ఏ అవసరమైన తమ వెంట ఉంటామని స్వాతిరెడ్డి స్థానిక గ్రామస్తులకు తెలిపారు. గ్రామంలోని నీటి నమూనాలు ప్రజల నుండి రక్తనామునాలు తీసుకున్నారు. తమ గ్రామానికి వైద్య బృందాన్ని పంపిన తమ నేత ఆనం రామనారాయణరెడ్డికి ఈ సందర్భంగా మల్లు స్వాతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# పన్నుల వసూళ్ల బృందాన్ని పర్యవేక్షించండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ వారాంతపు సమీక్షా సమావేశంలో భాగంగా కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం ఇంజనీరింగ్ విభాగం వారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. సిబ్బందికి నిర్దేశించిన రోజువారి, వారాంతపు తాగునీటి కుళాయి పన్నుల లక్ష్యాలను కచ్చితంగా వసూలు చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. అలాగే నగరంలోని అనధికారిక కొళాయిలను గుర్తించి వాటిని రెగ్యులరైజ్ చేయించాలని, అలాగే సిబ్బంది అందరూ బృందంగా ఏర్పడి రెవెన్యూ, కొళాయి పన్నులు వసూలు జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పన్నుల వసూళ్ల బృందాలను అసిస్టెంట్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించవలసిందిగా ఆదేశించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ రహంతు జానీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శేషగిరిరావు, అనిల్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రఘురాం, ఏఈలు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



## 24న అభివృద్ధి పండుగ : టీడీపీ నాయకులు కోటంరెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఈనెల 24వ తేదీన నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలో జరగబోయే 27కోట్ల రూపాయలతో 240 పనుల శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లపై తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్, కో-క్లస్టర్ ఇన్‌చార్జ్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములు చేయాలన్నారు.

## మున్సిపల్ సిబ్బంది ఆటలు పోటీలకు కమీషనర్



**కావలి, మేజర్‌న్యూస్ :** జనవరి 26న గణతంత్ర దినోత్సవ సందర్భంగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు కావలి పురపాలక సంఘం, సచివాలయ ఉద్యోగులకు వివిధ రకాల క్రీడా పోటీలు గత మూడు రోజుల నుండి నిర్వహించుచున్నారు. అందులో భాగంగా గురువారం స్థానిక జవహర్ భారతి కళాశాల మైదానం నందు బ్యాట్మింటన్ పోటీలు, క్రికెట్ పోటీలను స్థానిక జిల్లా పరిషత్తు పాఠశాల ఆవరణ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ ఈ పోటీలను ప్రారంభించారు. ప్రారంభం సమయంలో వారితో కూడా ఉత్సాహంగా ఆడారు. అలాగే గణతంత్ర దినోత్సవం సందర్భంగా బహుమతులు ఎమ్మెల్యే కావ్య ద్వారా అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.సాయిరాం, మేనేజర్ పి.ఫణికుమార్, రెవెన్యూ అధికారి పిఎండి అలిమ్, మున్సిపల్ సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

## లోకేష్ జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్లో శుక్రవారం సాయంత్రం నిర్వహించే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని మండల టీడీపీ క న్వినర్ చింతనబోయిన బయ్యన్న గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే వింజమూరు టీడీపీ ప్రధాన కార్యాలయంలో ఉదయం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించడంతో పాటు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావున మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభ



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ హేమంత్‌కుమార్ అన్నారు. మండలంలోని రామాపురం గ్రామ సచివాలయంలో గురువారం తాసిల్దార్ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామసభ పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న సమస్యలపై ప్రజలు అర్జీలను నేరుగా సమర్పించాలని సూచించారు. సచివాలయానికి రాలేని వారు బయట ప్రదేశాల్లో ఉన్నప్పటికీ అర్జీలు సమర్పించవచ్చని అందిన ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కారం చేస్తామని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు 'వన్ మంత్ -వన్ విలేజ్ ఫోర్ విజిట్స్' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా సభకు మొత్తం 4 అర్జీలు వచ్చాయి అన్నారు. వాటిలో 3 రెవెన్యూ 1 పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించినవని వివరించారు. వచ్చిన సమగ్రంగా పరిశీలించి త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## నేడు రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

**రాపూరు, మేజర్‌న్యూస్ :** యువ నాయకులు, రాష్ట్ర శాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా శుక్రవారం రాపూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేయడం జరుగుతుందని పెంచల కోన దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ అధ్యక్షులు చెన్ను తిరుపాల్ రెడ్డి రాపూరు మండల టీడీపీ అధ్యక్షులు చెన్ను అశోక్‌రెడ్డి తదితరులు గురువారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. మంత్రి లోకేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించు కుని రాపూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు, అగ్రకట్ట ప్రాంతంలోని చల్లా యానాదులకు పండ్లు, రొట్టెలు పంచడం జరుగుతుందని వారు ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో పాల్గొని విజవంతం చేయాలని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు చెన్ను సోదరులు సంయుక్తంగా పిలుపు నిచ్చారు.

# కలువాయిలో కలెక్టర్ సుడిగాలి పర్యటన





**కలువాయి, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ హిమాన్ శుక్ల కలువాయిలో సుడిగాలి పర్యటన చేశారు. గురువారం మధ్యాహ్నం కలువాయి వచ్చిన ఆయన ముందుగా మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. రెవిన్యూ సమస్యపై చర్చించారు. అనంతరం ఎంపీడీఓ శైలజతో మండల అభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. కలువాయిలో అక్రమణలకు గురైన ఇండ్ల స్థలాలు, పొలాల గురించి తహసీల్దార్ కృష్ణ రెడ్డితో చర్చించారు. అనంతరం కలువాయిలోని బాలికల హాస్టల్‌కు వెళ్లి పిల్లలతో మాట్లాడారు. హాస్టల్‌లో మరుగుదొడ్లు, నీటి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలువాయిలోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఓపీ రిజిస్టర్ పరిశీలించారు. కలెక్టర్ ఆసుపత్రిలో బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. మరల మార్చి నెలలో కలువాయికి వస్తానని చెప్పారు. నా దృష్టికి వచ్చిన సమస్యలు అన్ని పరిష్కారం అయి ఉండాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంపీడీఓ, తహసీల్దార్, డాక్టర్ రమ్య, హాస్టల్ వార్డన్ వెంకట రమణమ్మ, సిబ్బంది ఉన్నారు.

# అభివృద్ధి పథంలో కమ్మపాలెం..





## 75 లక్షలతో సిమెంట్ రోడ్లు, పైపులైన్ల నిర్మాణం

**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి పంచాయతీ పరిధిలోని కమ్మపాలెం గ్రామంలో సుమారు 75లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని ఉప సర్పంచ్ మాలకొండ రెడ్డి, నాయకులు గంట అశోక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వ హయాంలో గ్రామంలో కనీసం సిమెంట్ రోడ్లు కానీ, దెబ్బతిన్న పైపులైన్ల మరమ్మతులు కానీ జరగలేదని అన్నారు. సరైన రహదారి సౌకర్యం లేక కొన్నేళ్లుగా పడుతున్న ఇబ్బందులను గమనించిన ప్రస్తుత ప్రభుత్వం, కావలి – ఉదయగిరి ప్రధాన రహదారిని కలుపుతూ గ్రామంలోకి నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టింది అని తెలిపారు. రోడ్డు నిర్మాణంతో పాటు గ్రామంలో అసంపూర్తిగా ఉన్న పైపులైన్ పనులను కూడా పూర్తి చేస్తున్నట్లు ఉప సర్పంచ్ మాలకొండ రెడ్డి, నాయకులు గంట అశోక్ పేర్కొన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో జలదంకి పంచాయతీలోని అన్ని గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నాయని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి, యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్న ఎమ్మెల్యే కాకర్లకు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జల్దింకి చెరువు ప్రెసిడెంట్ గంటా సుబ్బానాయుడు, గోసు ప్రసాద్, చప్పుడి శ్రీనివాసులు, వర్ధినేని బాలకృష్ణ, పులివర్తి సుధాకర్, తమ్మినేని కొండప నాయుడు కమ్మ పాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న మంత్రి ఆనం



**తిరుమల, మేజర్‌న్యూస్ :** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఏపీ దేవాలయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. గురువారం ఉదయం వీఐపీ విరామ సమయంలో ఆనం రామనారాయణరెడ్డి కుటుంబ సభ్యులతో శ్రీవారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం విదేశాలలో పారిశ్రామిక దిగ్గజాలతో సీఎం సమావేశం వస్తున్నారు. రాష్ట్రాన్ని ఒక గొప్ప ఆధ్యాత్మిక కేంద్రం గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం, అందుకోసం నిరంతరం కృషి చేస్తున్నాం. వైకుంఠ ఏకాదశి, సంక్రాంతి పండుగలను హిందూ ధర్మ ఆచారాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహించాం. తిరుమలలో జరగబోయే రథసప్తమి వేడుకలకు టీటీడీ సర్వం సిద్ధం చేసింది. అరసవల్లిలో జరగబోయే రథసప్తమి వేడుకలు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశాం. అరసవల్లిలో జరిగే రథసప్తమి వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి అచ్చెన్నాయుడు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి అచ్చెన్నాయుడు స్వయంగా ఉండి అరసవల్లిలో వేడుకలను పర్యవేక్షిస్తారు.

## నేడు పిల్లలకు అక్షరాభ్యాసం జరిపే వసంత పంచమి

(మొదటి పేజీ తరువాయి)



ప్రకృతిలో పసుపు పూలు వికసిస్తాయి, కొత్త మొగలు పుట్టుకొస్తాయి, వసంత ఋతువు స్వాగతం చేస్తూ ఉంటుంది. దీనిని శ్రీ పంచమి, మదన పంచమి, సరస్వతి పంచమి అని కూడా పిలుస్తారు. ఈ దినాన సరస్వతీదేవి జన్మించినట్టు పురాణాలు చెబుతాయి. పూజా విధానంసరస్వతీదేవి, లక్ష్మీదేవి, కామదేవుడు, రతీదేవిని పూజిస్తారు. పుస్తకాలు, కలాలు పూజించి విద్యాభ్యాసం మొదలుపెట్టడానికి శుభమని నమ్మకం. తూర్పు భారతదేశంలో సరస్వతి పూజ ముఖ్యం, ఉత్తర భారతదేశంలో వసంతోత్సవంగా జరుపుకుంటారు.

# నాణ్యమైన విద్యుత్ సేవలే ప్రథమ కర్తవ్యం

- అంతరాయరహిత విద్యుత్ సరఫరాకు పెద్దపేట
- వినియోగదారులకు అందుబాటులో సిబ్బంది
- యుద్ధ ప్రాతిపదికన సమస్యలు పరిష్కారం
- బీవీనగర్ అసిస్టెంట్ ఇంజనీరు టీవీ రామ్ ప్రసాద్ రెడ్డి

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ నెల్లూరు టౌన్ విద్యుత్ ఆపరేషన్ డివిజన్ అధీనంలో ఉన్న భక్తవత్సల నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని వినియోగదారులకు అంతరాయ రహిత వాతావరణం మధ్య నాణ్యవంత మైన విద్యుత్ సరఫరాతో కూడిన సౌకర్యవంత మైన సేవలందించడమే ప్రథమ కర్తవ్యమని అసిస్టెంట్ ఇంజనీరు టీవీ రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బీవీ నగర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఉన్న 11కేవి ఫీడర్లు.. ట్రాన్స్ఫార్మర్లు.. లైన్ల స్థితిగతులతోపాటు వినియోగదారులకు అందిస్తున్న సౌకర్యవంతమైన కరెంటు సరఫరా పై క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశానుసారం.. విద్యుత్ ఉన్నతాధికారుల మార్గదర్శకాలతో బీవీ నగర్ సెక్షన్ పరిధిలో చేపట్టిన కరెంటోళ్ల జన బాట కార్యక్రమానికి విశేష స్పందన లభించిందన్నారు. భక్తవత్సల నగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో మొత్తం 29000 సర్వీసులు ఉన్నట్లు తెలిపారు. అందు నిమిత్తం ప్రతినెల బిల్ డిమాండ్ కింద రూ3.50కోట్లు వస్తుందన్నారు. బీవీ నగర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గృహ.. వ్యాపార.. వాణిజ్య.. ఇతర పారిశ్రామిక రంగాలకు చెందిన వినియోగదారులకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు తలెత్తే విద్యుత్ సమస్యలను గుర్తించి తక్షణ చర్యలతో సమస్యను పరిష్కరించడంతోపాటు నిరంతర విద్యుత్ సేవలను యధావిధిగా అందించేందుకు సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. విద్యుత్ వినియోగదారుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సౌర విద్యుత్ సేవల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ప్రోత్సాహం.. ఉన్నతాధికారుల దిశ.. నిర్దేశిత. మార్గదర్శక ఆదేశాలను శిరోధార్యంగా భావిస్తూ విద్యుత్ సంస్థ అభివృద్ధిలో కీలక భాగస్వామ్య పాత్రను పోషిస్తున్న వినియోగదారులకు సంతృప్తికర సేవలందించి సంస్థ గౌరవ ప్రతిష్టలను పెంచేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం అందిస్తున్న వినూత్న రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని.. విద్యుత్ చౌర్య నియంత్రణలో స్వచ్ఛందంగా భాగస్వాములై సంస్థ మనుగడకు తమ వంతు



తోడ్పాటును అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అంగన్‌వాడీల ఉద్యమం ఫలించేనా..


అంగన్‌వాడీ కార్యకర్తల ధర్నా ఫైల్‌ఫోటో

- అమలుకు నోచుకోని నాటి వైసీపీ సర్కారు హామీలు
- నేటి టీడీపీ హామీలపై ఎదురుచూపులు
- ఫోన్‌లను వాపసుచేసిన కార్యకర్తలు
- నేడే ధర్నా, మానవహారం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ నియమాలమేరకు విద్యార్హతలు కలిగి, ఇంటర్వ్యులల్లో నెగ్గి అంగన్‌వాడీ కార్యకర్తలుగా నామమాత్రపు గౌరవవేతనంతో నియమితులై దశాబ్దాలతరబడి కొనసాగుతుండగా వారికి కనీసవేతనాలు లభించే పరిస్థితి కానరావడంలేదు. ఎన్నెన్నో ఉద్యమాలు, ఆందోళనలు, 42రోజులపాటు సమ్మె తదితర కార్యక్రమాలను నిర్వహించినా వారికి ఫలితం లభించలేదు. ప్రభుత్వం అనేక యాప్‌లు రూపొందించి అమలులోకి తేగా అవి సక్రమంగా పనిచేయక, ఆన్‌లైన్‌లో ఫోటోలు, వివరాలు నమోదుకాక గంటలతరబడి ఇబ్బంది పడుతూ విసిగివేసారిపోయి ఇటీవల తమవద్ద ఉన్న ఫోన్లను ప్రభుత్వానికి వాపసు చేశారు. తాజాగా గురువారం ధర్నా, మానవహారం కార్యక్రమాలకు సిద్ధమయ్యారు. 500 రూపాయలతో ప్రారంభమైన అంగన్‌వాడీ కార్యకర్తలు, 250రూపాయలతో ప్రారంభమైన అంగన్‌వాడీ సహాయకులకు తరచూ ఉద్యమాలు సాగించగా అప్పుడప్పుడూ ప్రభుత్వాలు కొద్దికొద్దిగా వేతనాలు పెంచి నేడు అంగన్‌వాడీ కార్యకర్తలు 11500 రూపాయలు, సహాయకులు 7000రూపాయల గౌరవవేతనం పొందుతున్నారు. పూర్తిసమయం కేటాయించి చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తూ గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు కనీసవేతనాలు కూడా లభించడం లేదంటూ 2023 డిసెంబర్ 12వ తేదీ నుండి 2024 జనవరి 24వ తేదీ వరకు నిరవధికసమ్మె చేశారు. ధర్నాలు చేశారు. వివిధరకాల నిరసనలు చేశారు. వైసిపి మినహా అన్ని రాజకీయపార్టీలు, వివిధ ప్రజాసంఘాల వారు మద్దతిచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఉద్యమం కొనసాగింది. అయితే అప్పటి వైసిపి ప్రభుత్వం అనేకరకాలుగా వారిని బెదిరించారు. నోటీసులిచ్చారు. ఉద్యోగాలు తొలగిస్తామంటూ షోకాజ్ నోటీసులిచ్చారు. సచివాలయసిబ్బందితో అంగన్‌వాడీకేంద్రాలు నిర్వహిస్తామంటూ తాళాలు కూడా పగులగొట్టించారు. వారందరి ఉద్యోగాలు తొలగించి కొత్తవారిని నియమించుకునేలా నోటిఫికేషన్లు కూడా సిద్ధం చేశారు. దీర్ఘకాలింగా సంఘటితమైన అంగన్‌వాడీలు 43రోజులపాటు సమ్మెచేసి సంక్రాంతి, క్రిస్మస్ పండుగలను సైతం లెక్కచేయకుండా శిబిరాల్లోనే ఉన్నారు. పలుదపాలు అప్పటి వైసిపి ప్రభుత్వం ఉద్యమనేతలతో చర్చలు జరపడం, విఫలం కావడంతో 42వరోజుకు సమ్మె చేరిన సందర్భంగా ప్రభుత్వం తమ సలహాదారు సజ్జలరామకృష్ణారెడ్డిద్వారా ఉద్యమనేతలతో చర్చలు జరిపి కొన్ని హామీలిచ్చారు. అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని, 26 వేల రూపాయల కనీసవేతనాలివ్వాలని, మినీ అంగన్ వాడీలను మెయిన్‌లుగా మార్చాలని, పెన్షన్ అమలుచేయాలని, గ్రాట్యుటి ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ సంక్షేమపథకాలు వర్తింపజేయాలని, రిటైర్‌మెంట్‌బెనిఫిట్ 5లక్షల రూపాయలకు పెంచాలని, అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకురాలు ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, యాప్‌లబెడద తొలగించి ఒకే యాప్ అమలు చేయాలని తదితర డిమాండ్లతో వారు దీర్ఘకాలిక ఉద్యమం సాగించారు.

## అమలుకాని వైసీపీ హామీలు

చర్చలద్వారా అప్పటి వైసీపీ ప్రభుత్వం కొన్ని హామీలివ్వగా జివోలిచ్చామన్నారే తప్ప అమలుకు నోచుకోలేదు. గ్రాట్యుటి ఇస్తామని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ కార్యకర్తలకు 50వేల నుండి 1.2లక్షలకు పెంచుతామని, సహాయకులకు 40వేల నుండి 60వేలకు పెంచుతామని, రిటైర్‌మెంట్ వయసు 60నుండి 62సంవత్సరాలకు పెంచుతామని టిఏ,డిఏలు చెల్లిస్తామని హామీలిచ్చి ఆమేరకు జివోలిస్తున్నామని ప్రకటించారు. కనీసవేతనం, వేతనాల పెంపు విషయమై మాత్రం ఎలాంటి హామీ ఇవ్వలేదు. అయితో వారు ఈ ఉద్యమం అనంతరం 5నెలలు అధికారంలో ఉన్నా ఇచ్చిన హామీలను అమలుచేయకుండా నిర్లక్ష్యం చేశారని వారంతా వాపోతున్నారు.

## టీడీపీ హామీలపై ఎదురుచూపులు

నాటి సమ్మె సందర్భంగా మద్దతిచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేతలు నారా చంద్రబాబు నాయుడు, నారాలోకేష్‌బాబు తదితరులు అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులను వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం అత్యంత విచారకరమని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామని, వారి న్యాయమైన కోర్కెలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీలిచ్చారు. నాలుగురోజుల క్రితం మహిళా, శిశుసంక్షేమశాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామన్నారు. అయితే ఏమేరకు న్యాయం చేస్తారు, ఏ కోర్కెలను ఆమోదిస్తారో స్పష్టం చేయలేదు. అయినా తెలుగుదేశం పాలకులపై నమ్మకం ఉందని, తమకు తప్పకుండా న్యాయం చేస్తారంటూ అంగన్‌వాడీలు పేర్కొంటూ ప్రభుత్వ నిర్ణయాలకోసం ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. మరి అంగన్‌వాడీలకు ఎలాంటి ప్రయోజనాలను ప్రభుత్వం కల్పిస్తుందో చూడాల్సి ఉంది.

# రేషన్ బియ్యం సీజ్.. గోడౌన్ తరలింపు

### రోడ్డు ప్రమాదంతో దొరికిన రేషన్ బియ్యం



**మనుబోలు, మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదం తోస్మగలింగ్ అవుతున్న రేషన్ బియ్యం దొరికాసయి. చెన్నై-కలకత్తా, 16వ నెంబర్ జాతీయ రాజధారిపై బుధవారం తెల్ల వారుజామునట్రక్ ఆటో లారీని వేగంగా వెళుతూఢీ కొంది. ఈప్ర మాదంలోడ్రైవర్ మరియమ్మ ముని స్వామి మృతి చెందిన సంగతి తెలిసిందే. ప్రమాదం కు గురి అయిన ట్రక్ ఆటోలో రేషన్ బియ్యం గుర్తించారు. స్టాక్ -96 బస్టాలు రేషన్ బియ్యం, వాహనం ఏపీ. 39.యు.యు. 0233 ఎస్ఐ శివ రాకేష్ సీజ్ చేసి, సీఎస్‌డీటీ మనుబోలు వారికి అప్పగించినారు. సీఎస్‌డీటీ ఐ.రవి, పంచనామా నిర్వహించి, గురువారం స్టాక్‌ని పొదలకూరు గోడౌన్ నందు అప్పగించారు. సీజ్ చేసిన బియ్యం, వాహనం విలువ రూ 3,65,040/- ట్రక్ ఆటో యజమాని నెల్లూరు నవ పేటకు చెందిన రంగారావుగా పోలీసులు విచారణలో తేలింది. పోలీసులు రంగారావుని విచారించగా డ్రైవర్ బాడుగ ఉందని తీసుకువెళ్లాడని తనకు రేషన్ బియ్యం తరలిస్తున్న సంగతి తెలియదని ఓనర్ రంగారావు చెప్పినట్లు సమాచారం.

# ప్రజాదర్బార్‌లో 1216 అర్జీలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ ఆదేశాల మేరకు గురువారం నెల్లూరు నగర నియోజకవర్గంలోని 9, 45, 47, 54 డివిజన్లలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రజల నుంచి 1216 అర్జీలను స్వీకరించారు. ప్రధానంగా పింఛన్లు, ఇంటి స్థలములు, రేషన్ కార్డులు, పన్నులు, వీధి కుక్కలు, దోమల సమస్యలు వంటి వాటిపై వినతులు వచ్చాయి. కార్యక్రమంలో 1, 2 జోన్లలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, 9వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ కువ్వారపు బాలాజీ, నెల్లూరు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ హిమబిందు, 45 వ వార్డు ఇంచార్జ్ పోకల రవి, జోన్ 3లో 47వ డివిజన్ కార్పొరేటర్ రామకృష్ణ, నెల్లూరు నగర పాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ వాసుబాబు, జోన్ 4లో 54వ డివిజన్ కార్పొరేటర్ సఫియా బేగం, క్లస్టర్ ఇంచార్జ్ జహీర్, ఏఈ గోపినాథ్, కోఆర్డినేటర్లు, ఇతరులు పాల్గొన్నారు.

# నేడు సాగరంలో లోకేష్ జన్మదిన వేడుకలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం ఆదేశాలతో నిర్వహిస్తున్నట్లు తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు మెట్టుకూరు కృష్ణారెడ్డి గురువారం తెలిపారు. ఉదయం 11 గంటలకు మంత్రి నారా లోకేష్ బాబు భారీ కేక్ కటింగ్, రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమం జరుగుతాయని తెలిపారు. మండలంలోని తెలుగుదేశం నాయకులు, మండల కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొనాలని తెలిపారు.

# బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పోలిచెర్ల ఉదయ్ కుమార్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పోలిచెర్ల ఉదయ్‌కుమార్‌ను ఆమోర్చ రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ నియమించారు. ఆయన కొడవలూరు మండలం ఎల్లాయపాలెం గ్రామంలో జన్మించి చిన్నతనం నుండే ఆర్‌ఎస్‌ఎస్‌లో స్వయంసేవక్‌గా పెరిగి అనంతరం విద్యార్థి దశలో వీఆర్ కళాశాలలో ఏబీవీపీ నాయకుడిగా పనిచేస్తూ ఏబీవీపీ నగర కార్యదర్శి గాను, జిల్లా కన్వీనర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబరు ఎస్వి యూనివర్సిటీ తిరుపతి ఇన్‌చార్జ్, విక్రమ సింహపురి యూనివర్సిటీ ఇన్‌చార్జ్‌గాను, బీజేవైఎం నెల్లూరు జిల్లా అధ్యక్షులు గాను, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేవైఎం కోస్తాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్‌గా పని చేశారు. ఈ సందర్భంగా ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకంతో పార్టీలో అత్యంత కీలక బాధ్యతలు అప్పజెప్పిన ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఇతర జిల్లా, రాష్ట్ర నాయకులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# హౌస్ మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో స్వచ్ఛమైన ఓటరు జాబితా తయారీకి మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎల్.రామ్మోహన్ పేర్కొన్నారు. గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల తహసీల్దారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 54.85శాతం మాత్రమే మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిందని, దానిని 75శాతానికి పెంచాలన్నారు. ఫారం-6, 7, 8 క్లయిమ్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా 23న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతిజ్ఞ చేయించాలన్నారు. నూతనంగా ఓటు హక్కు పొందిన వారిని సన్మానించాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ నీహా, డీఈఓ అలీం రాజకీయ పార్టీల నాయకులు బయ్యన్న, అక్కి బాస్కర రెడ్డి, రవీంద్ర, తిరుపతి, ప్రదీప్, వెంకటేశ్వర్లు ఏఆర్ ల్వోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెన్నవాడ పాఠశాలను తనిఖీచేసిన డైట్ లెక్చరర్





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పల్లిపాడు ఉపాధ్యాయ శిక్షణా సంస్థ (డైట్) సీనియర్ లెక్చరర్ ఎస్ఎస్ ఖాజారసూల్ గురువారం ఆత్మకూరు మండలం వెన్నవాడ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులను ఇంగ్లీషు, తెలుగు, గణితంలో చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలయందు తరగతుల వారీగా వారి ప్రగతిని ఆయన పరిశీలించారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించి విద్యార్థుల ప్రగతి చాలా బాగుందని ప్రశంసించారు. ఈపాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కలిశెట్టి రవీంద్రకుమార్ బోధన, అభ్యాససంపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడంతోపాటు వారిని అత్యంత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతూ సాంస్కృతి అంశాలు, ఆటలు, క్రీడలు, సాధారణ అంశాలపట్ల కూడా తర్ఫీదునిస్తూ వారిలో ఆసక్తిపెంపొందింపజేస్తుండడంతో గతంలో పలువురు డివిజన్, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ముక్కుమీదవేలేసుకొని రవీంద్ర కుమార్‌ను, ఉపాధ్యాయినిని అభినందించారు. ఉపాధ్యాయులు ఇంగ్లీషు, తెలుగు, గణితం విషయాల్లో తయారుచేసిన ఇంటరాక్టివ్ లెర్నింగ్ మెటీరియల్‌ను పరిశీలించి ఎలా వినియోగిస్తారో ఆయన అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నోటు పుస్తకాలను పరిశీలించారు. జీఎఫ్ఎల్ఎన్ పట్ల ఆయన అత్యంత సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి రికార్డులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అన్నింటిపట్ల ఆయన అత్యంత సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రవీంద్రకుమార్, ఉపాధ్యాయిని విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో యూరియా



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని రైతులందరికీ యూరియా అందుబాటులో ఉంచడం జరిగిందని నెల్లూరు జిల్లా వ్యవసాయ అధికారి పి.సత్యవాణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ..నెల్లూరు జిల్లాకు రబీ 2025-26 గాను అన్ని పంటలకు అవసరమైన 94383 మెట్రిక్ టన్నులు యూరియా ఎరువు పంపిణీకి ప్రణాళిక చేశారు. 01.10.2025 నాటికి 3593 మెట్రిక్ టన్నులు జిల్లాలో ప్రారంభ నిల్వలు అందుబాటులో ఉన్నాయి. 01.10.2025 నుండి 31.01.2026 వరకు నెల్లూరు జిల్లాలో 76358 మెట్రిక్ టన్నులు అవసరం కాగా ఇప్పటికే 82503 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా సమృద్ధిగా జరిగి, రైతులకు అందుబాటులో ఉంచబడింది. 01.10.2025 నుండి 22.1.2026 వరకు జిల్లాలో మొత్తం 75956 మెట్రిక్ టన్నులు యూరియా విక్రయించడం జరిగింది. ప్రస్తుతం 12392 మెట్రిక్ టన్నులు యూరియా ను ప్రైవేటు డీలర్ల దగ్గర, కోఆపరేటివ్ సొసైటీలలో, ఆర్ఎస్కెలలో, మార్క్ ఫెడ్ గోడౌన్లో, రిటైల్ హోల్సేల్, కంపెనీ గోడౌన్లలో అవసరం కంటే నిల్వలు అధికంగా అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. అలాగే జనవరి నెలకు రావలసిన యూరియా 23577 మెట్రిక్ టన్నులు, జనవరి నెలకు ఇప్పటి వరకు వచ్చిన యూరియా ఎరువులు 10,444 మెట్రిక్ టన్నులు. జిల్లాకు నేషనల్ ఫర్టిలైజర్ లిమిటెడ్ (ఎన్ఎఫ్ఎల్) యూరియా ఒక ర్యాక్ 2000 మెట్రిక్ టన్నులు పడుగుపాడు ర్యాక్ పాయింట్ ఉందని తెలిపారు. మరో రెండు మూడు రోజులలో ఇండియా పోటాష్ లిమిటెడ్ (ఐపీఎల్) ఒక ర్యాక్, మద్రాస్ ఫర్టిలైజర్ లిమిటెడ్ (ఎంఎఫ్ఎల్) ఒక ర్యాక్, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (సీఐఎల్) 1 ర్యాక్ చొప్పున మొత్తం కలిపి 11,000 మెట్రిక్ టన్నులు యూరియా జిల్లాకు వస్తుంది కావున జిల్లాలో ఎరువుల కొరత లేదని రైతు సోదరులకు తెలియజేశారు.

### డీలర్లకు హెచ్చరిక

ఎవరైనా డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా.. ఎంఆర్పీ ధరలకు మించి విక్రయించినా.. లేదా ఎరువులను మళ్లింపునకు పాల్పడిన పక్షంలో వారి లైసెన్సులు రద్దు చేసి, ఎరువుల నియంత్రణ చట్టం-1985 ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడును. ఈ విషయాన్ని నెల్లూరు జిల్లా వ్యవసాయ అధికారి పి.సత్యవాణి తెలియజేశారు.

## శ్రీవార్ల నిత్య అన్నదానంకు విరాళం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు బుచ్చిరెడ్డిపాలెం మండలం, జొన్నవాడ క్షేత్రం, శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానమునకు హైదరాబాద్ వాస్తవ్యులు సత్యవోలు కౌసల్యమ్మ, వారి కుటుంబ సభ్యులు శ్రీవార్ల నిత్య అన్నదానం నిమిత్తం ఒక లక్ష నూట పదహారు రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి దాత గోత్రనామాలతో మల్లికార్జునస్వామికి కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కృష్ణపట్నం మత్స్యకారులకు అవగాహన



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సముద్ర తీర ప్రాంత భద్రత పైన కృష్ణపట్నం మత్స్యకారులకు అర్బాటి పాలెం కేంద్రంగా ఇండియన్ కోస్ట్ గార్డ్ స్టేషన్ కృష్ణపట్నం గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. దువరాజపట్నం మెరైన్ కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లు రెడ్డి హాజరయ్యారు. విశాఖపట్నం నుంచి వచ్చిన ఇండియన్ కోస్ట్ గార్డ్ బైక్ ర్యాలీ కృష్ణపట్నం చేరుకుంది. ఈ సందర్భంగా అనేక అంశాలను మెరైన్ సీఐ మత్స్యకారులకు తెలియజేశారు. కార్యక్రమం ముగింపు అనంతరం బైక్ ర్యాలీ చెన్నైకు వెళ్ళింది. కార్యక్రమంలో మెరైన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తే చర్యలు తప్పవు



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్లాస్టిక్ రహిత కావాలని నిర్మించేందుకు కావలి పట్టణ వ్యాపారస్తులకు మున్సిపల్ కార్యాలయంలో ఈ ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, ప్రతి ఒక్కరికి ఈ నిషేధంపై ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలపై కూడా వివరించడం జరిగిందని, ప్లాస్టిక్ నిషేధ వారోత్సవాల్లో భాగంగా మూడవరోజు ప్రతి దుకాణం దారులు తప్పనిసరిగా నియమ, నిబంధనలను పాటించాలని హానికరమైన ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని వాడితే కఠిన చర్యలు ఉంటాయని కావలి మున్సిపల్ రెవిన్యూ అధికారి ఎండి బషీర్ తెలిపారు. గురువారం తనిఖీలలో భాగంగా మున్సిపల్ సిబ్బందితో కలిసి ఈ తనిఖీలు నిర్వహించడం జరిగింది. కొన్ని దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకొని వారికి జరిమానా విధించడం కూడా జరిగిందని, రాబోయే రోజుల్లో ఇంకా కఠిన చర్యలు భారీ స్థాయిలో ఉంటాయని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.